## డి యం హెచ్ ఓ కార్యాలయం లో డెమో గా విధులలో చేరిన ఈడిగ నాగరాజు




అనంతపురం, అక్టోబర్ 3 (అనంత ప్రభ)
జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం లో మాస్ మీడియా విభాగం కు విభాగ అధికారిగా ఇదే కార్యాలయం లో పి ఓ డి టి టి విభాగంలో హెచ్ ఈ ఈ ఓ గా పనిచేస్తున్న ఈడిగ నాగరాజు పదోన్నతి పొంది జిల్లా మాస్ మీడియా అధికారిగా డెమో విభాగంలో విధులలో చేరడం జరిగింది
ఈ సందర్భంగా ఆయన జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ని కలిసి రిపోర్టు చేసుకున్నారు జిల్లా మాస్ మీడియా అధికారిగా పదోన్నతి పొంది విధులలో చేరిన నాగరాజు ను కార్యాలయం లో పలువూరు అధికారులు మరియు సిబ్బంది అభినందనలు తెలిపారు

## దేవేందర్ రెడ్డి పార్థివ దేహం కి పూలమాల వేసి నివాళులర్పించిన ఏపీ హెచ్ ఎస్ జి రాష్ట్ర కార్యదర్శి బాణా నాగేశ్వర్ రెడ్డి



తాడిపత్రి, అక్టోబర్ 3 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో ని గురు లాడ్జ్ దగ్గర లో కోమలి ఛాయమ్మ గారి దేవేందర్ రెడ్డి చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు ఉదయం వారి స్వగృహం కి వెళ్లి పార్థివ దేహం కు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి ఆయనతోపాటు జిల్లా సమాచార హక్కు ఉపాధ్యక్షుడు ఎన్ ఎం డి ఎస్ ఎస్ గౌరవాధ్యక్షులు కోటేగంటి నబి రసూల్

## సింగనమలలో ఎంపీడీవో భాస్కర్ ఆధ్వర్యంలో వాహన మిత్ర కార్యక్రమం



శింగనమల, అక్టోబర్ 3 (అనంత ప్రభ)
శనివారం సింగనమల మండలం ఆత్మరామస్వామి గుడి దగ్గర ఎంపీడీవో భాస్కర్ ఆధ్వర్యంలో వాహన మిత్ర కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. సింగనమల మండల వ్యాప్తంగా 277 మంది వాహన మిత్ర కార్యక్రమానికి అర్హులైన ఆత్మరామస్వామి గుడి దగ్గరకు హాజరుకావాలని అర్హులైన సభ్యులకు వారి వ్యక్తిగత ఖాతాలో డబ్బులు జమ చేయడం జర్నుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఎంపీడీవో భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు

## అంగరంగ వైభవంగా ఆయుధ పూజా కార్యక్రమం



మడకశిర, అక్టోబర్ 3 (అనంత ప్రభ)
మడకశిర పట్టణంలోని మారుతి నగర్ లో గురువారం ఆయుధ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఆనవాదిగా వస్తున్న ఆచారాలతో వాహనాలను ప్రత్యేకంగా అలంకరించి భక్తి భక్తిశ్రద్ధలతో,పూజా కార్యక్రమం నిర్వహించి, పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో, అనంత ప్రభ విలేఖరి, కృష్ణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఎస్సీ స్మశానవాటికులకు రహదారులు ఏర్పాటు



కూడేరు, అక్టోబర్ 10 (అనంత ప్రభ)
కూడేరు మండలం పలు గ్రామాలలో దళిత కాలనీలకు సంబంధించి స్మశాన వాటికలో కంప చెట్టు తొలగింపు, అలాగే స్మశానానికి వెళ్లే దారులను మట్టి రోడ్లు వేయించడం మండల వ్యాప్తంగా పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. దళితులకు సంబంధించిన స్మశాన వాటికలను చెట్టును తొలగించి జెసిపిలతో శుభ్రం చేయడంతో పలు గ్రామాలలో దళిత కాలనీవాసులు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఎన్నో సంవత్సరాల నుండి చాలా అధ్వానంగా స్మశాన వాటిక లేక పోవడానికి కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఈ విషయంపై దళిత నాయకులు చొరవతో స్మశాన వాటికి వెళ్లే రహదారిని శుభ్రం చేయడంతో పయ్యావుల బ్రదర్స్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవకు, పయ్యావుల శ్రీనివాసులకు, రుణపడి ఉ ఒటామని నాగిరెడ్డిపల్లి గ్రామ దళితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హరి, రాజశేఖర్, రవి,వేణు, శ్రీనివాసులు, వెంకటరాముడు, అంకె రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు,

## వైయస్సార్సీపి డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమం




మడకశిర, అక్టోబర్ 3 (అనంత ప్రభ)
శనివారం ఉదయం 10 గంటలకు అమరాపురం మండలంలోని అమరాపురం మండల కేంద్రంలో వై-యస్సార్ సర్కిల్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం వైయస్సార్సీపి డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలకప్ప గారు విచ్చేయుచున్నారు కావున అమరాపురం మండలంలోని రాష్ట్ర నాయకులు నియోజకవర్గం అధ్యక్షులు పంచాయితీల కన్వీనర్లు కమిటీ సభ్యులు పంచాయతీ పరిధిలో ఉన్న అనుబంధ విభాగపు కన్వీనర్లు కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు మండల ఎంపీపీ వైస్ ఎంపీపీలు సర్పంచులు ఎంపీటీసీలు మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు మండల పరిధిలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విచ్చేసి డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను ప్రార్థించుచున్నాను

## నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజీ విగ్రహానికి ఘన నివాళులు



తాడిపత్రి, అక్టోబర్ 3 (అనంత ప్రభ)
తాడపత్రి నియోజకవర్గం తాడపత్రి పట్టణంలో ఈరోజు 02/10/2025 గురువారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ సర్కిల్ నందు ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన సమాచార హక్కు జిల్లా ఉపాధ్యక్షులు నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘంగౌరవాధ్యక్షులు కోటేగంటి నబి రసూల్ మరియు నూర్ భాషా ముస్లిం ((దూదేకుల) సేవా సంఘం కార్యాలయంలో జాతిపిత గాంధీ పటానికి లాల్ బహుదూర్ శాస్త్రి గారు పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ గౌరవాధ్యక్షులు గౌరవ సలహాదారులు కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు

## పులమితి గ్రామ పొలాల్లో పేకాట స్థావరం పై దాడి 8 మంది నుండి 10,300/- రూపాయలు స్వాధీనం




హిందూపురం, అక్టోబర్ 3 (అనంత ప్రభ)
హిందూపురం రూరల్ ఇన్స్పెక్టర్ అయిన జనార్ధన్ మరియు లేపాక్షి పోలీసు స్టేషన్ ఇంచార్జ్ సబ్- ఇన్స్పెక్టర్ మునీర్ పోలీసు సిబ్బంది సహాయముతో పేకాట గూర్చి రాబడిన సమాచారం పై లేపాక్షి మండల పరిదిలోని పులమితి గ్రామ పొలాల్లో పేకాట స్థావరం పై దాడి చేసి 8 మంది వ్యక్తులను పట్టుకొగా కొంత మంది పారిపోయినారు. దొరికిన 8 మంది నుండి 10,300/- రూపాయలు మరియు 6 మోటార్ సైకిల్ లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. పై పేకాట స్థావరం నుండి పారిపోయిన వారి కోసం గాలిస్తున్నాము. తప్పించుకొని పారిపోయిన పులమితి గ్రామానికి చెందిన మౌలా, నాగప్ప అను వారు జూదం నిర్వహిస్తారని విచారణలో తెలిసింది. లేపాక్షి పోలీసు స్టేషన్ పరిధిలో ఎక్కడైనా జూదం ఆడిన లేక జూదం నిర్వహించిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవడమే కాక ఓపెన్ కౌన్సిలింగ్ చేయడం జరుగుతుంది, అంతేకాక జూదం నిర్వహించేవారు గాని జూదం ఆడేవారు కానీ రెండోసారి దొరికినట్లైతే వారి పైన పిడి యాక్ట్ పెట్టి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది,

## ఉపాధి హామీ ప్రణాళిక పై గ్రామసభ




కూడేరు, అక్టోబర్ 10 (అనంత ప్రభ)
కూడేరు మండలంలోని ముద్దలాపురం, అరవకూరు, కలగళ్ల, మరుట్ల, కమ్మూరు మరియు గోటుకూరు గ్రామపంచాయతీలలో ప్లానింగ్ ప్రాసెస్ ఎఫ్ వై 2026-27 లో ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టడం పనుల గుర్తింపు ప్రణాళిక ప్రక్రియపై గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ సెక్రటరీలు , సర్పంచులు మరియు ప్రజా ప్రతినిధులు, నాయకులు ఏపీఓ పోలేరయ్య ఈసీ రాజష్ కుమార్ సంబంధిత గ్రామపంచాయతీల సాంకేతిక సహాయకులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ మారమ్మ దేవతకు బోనాల సమర్పణ



కూడేరు, అక్టోబర్ 3 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని జయపురం గ్రామంలో శ్రీ మారెమ్మ దేవతకు అమ్మవారికి దేవీ నవరాత్రులు ఆఖరి రోజు కావడంతో జయపురం గ్రామం నందు అమ్మవారికి తప్పెట్లు మంగళ వాయిద్యాలు నడమ భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన అనంతరం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## పెద్దఎత్తున విరాళం అందజేసిన బిసిసెల్ ఉపాధ్యక్షులు:హాలుకూరు కాంతరాజు



మడకశిర, అక్టోబర్ 3 (అనంత ప్రభ)
రోళ్ళ మండలం జీరిగేపల్లిలో జరుగుతున్న అమ్మాజీ జాతర సందర్భంగా పర్యటించిన వైసిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు దేవ-స్థానం అభివృద్ధికి 100001/- ఒక లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ వారు హాలకూరు కాంతరాజును దుస్సాలువతో సన్మానించి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆలయకమిటి వారు ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు హాలుకూరు కాంతరాజు అభిమానులు గుడిబండ మండల కన్వీనర్ డి.ఎల్. యంజారే గౌడ్, దొక్కలపల్లి సర్పంచ్ నటరాజు, రామక్రిష్ణ రెడ్డి, కోడిపల్లి కామరాజు, అవినకుంట రంగనాథ్, రామనహల్లి మంజు, బంద్రెపల్లె జగన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు









## పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్




కావాల్సిన పదార్థాలు ,క్యాబేజీ తరుగు - ముప్పావు కప్పు
మినప్పప్పు - అర కప్పు, కొత్తిమీర తరుగు - పావు కప్పు
పచ్చిమిర్చి - ఒకటి, ఉప్పు -రుచికి సరిపడా
నీళ్లు - తగినన్ని, నూనె - డీప్ ఫ్రై చేయడానికి సరిపడా
పచ్చి బఠానీ - పావు కప్పు, ఉల్లిపాయ - ఒకటి

తయారీ ఇలా

1. మినపప్పు నాలుగ్గంటలు నానబెట్టి రుబ్బుకోవాలి. నీరు ఎక్కువగా వేయకుండా చిక్కగా రుబ్బుకోవాలి.
2. క్యాబేజీ సన్నగా తరుక్కోవాలి. పచ్చి బఠానీలు ఉడకబెట్టాలి.
3. పచ్చిబఠానీలను మెత్తగా చేత్తో నలిపేయాలి.
4. మినపప్పు రుబ్బును గిన్నెలో వేసి అందులో పచ్చిబఠానీల పేస్టు, క్యాబేజీ తరుగు, ఉల్లిపాయల తరుగు, పచ్చిమిర్చి తరుగు వేసి కలపాలి.
5. అందులో ఉప్పు, కొత్తిమీర వేసి బాగా కలపాలి.
6. కళాయిలో నూనె వేసి వేడెక్కనివ్వాలి.
7. రుబ్బును వడల్లా నూనెలో వేయించుకుంటే క్యాబేజీ వడలు రెడీ అయిపోతాయి.
8. నూనెను పీల్చే కాగితంపై వాటిని వేస్తే వడల్లో ఉన్న నూనెను పీల్చేస్తాయి.

క్యాబేజీ ఉపయోగాలు...
క్యాబేజీ వాసన చాలా మందికి నచ్చదు. కానీ అది పోషకాల పుట్ట. ఇందులో కాల్షియం, అయోడిన్, పొటాషియం, సల్ఫర్, ఫాస్పరస్, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి. విటమిన్ల విషయానికి వస్తే ఎ, బి, సి , ఇ, కెతో పాటూ ఫోలిక్ యాసిడ్లు లభిస్తాయి. ఈ కూర తినడం వల్ల బరువు పెరగరు. క్యాలరీలు చాలా తక్కువగా లభిస్తాయి. దీనిలో యాంటీ బ్యాక్టిరియల్, యాంటీ వైరల్ శక్తి అధికం. క్యాబేజీని తరచూ తినడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. మహిళలు దీన్ని తినడం రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. అయితే అధికంగా తింటే మాత్రం సమస్యలు వస్తాయి. ఆడవారిలో థైరాయిడ్ వచ్చే ప్రమాదం ఉంది. అందుకే వారానికి రెండు మూడు సార్లు కన్నా ఎక్కువ తినకూడదు. గుండెజబ్బులు, స్ట్రోక్ వచ్చే

## మటన్ మెత్తగా, త్వరగా ఉడకాలంటే.. ఈ టిప్స్ ఫాలో అవ్వండి..!



అల్లం..

మటన్ ఉడికించేప్పుడు దానిలో అల్లం తురిమి/ అల్లం పేస్ట్ వేయండి. ఇలా చేస్తే.. మటన్ తర్వగా ఉడుకుతుంది. అల్లంలోని ప్రొటియోల్కెటి ఎంజైమ్స్ కారణంగా.. మటన్ మెత్తగా, త్వరగా ఉండుకుతుంది. మటన్ కూరలో సాధారణంగా అల్లంవెల్లుల్లి పేస్ట్ వేస్తూ ఉంటాం. కానీ ముందు అల్లం తురమ వేసి మాంసం ఉడికిన తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయండి.

బొప్పాయి..

మటన్ ఉడికేప్పుడు.. బొప్పాయి ముక్కలు వేసినా త్వరగా, మెత్తగా ఉండుకుతుంది. కుక్కర్‌లో మటన్ ఉడికించేప్పుడు.. పచ్చి బొప్పాయి ముక్క వేసి మూత పెట్టండి. ఇలా చేస్తే మాంసం మెత్తగా ఉడకడమే కాదు, మృదువుగానూ ఉంటుంది. బొప్పాయిలోని పెపైన్ అనే ఎంజైమ్ మాంసంలోని బంధాలు విడిగొడుతుంది. బొప్పాయిలోని ఎంజైమ్స్ మటన్ తొందరగా ఉడకడానికి సహాయపడతాయి. బొప్పాయి ఎక్కువగా వేయవద్దు.. ఇలా చేస్తే కర్రీ టేస్ట్ మారిపోతుంది.
పెరగుతో మారినేట్ చేయండి..